1

నవతెలంగాణ

మెదక్

గురువారం | 26 డిసెంబర్ 2024 | www.navatelangana.com

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తుల అరెస్ట్

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల పట్టణ శివారులో గంజాయి తాగుతూ, అమ్ముతున్న రాసూరి నవీన్, యేష బోయిన కరుణాకర్, చెట్క్యారి శ్రావణ్, పొన్నబోయిన పవన్ అనే వ్యక్తులను చేర్యాల పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి 50 గ్రాముల గంజాయి, ట్రాలీ ఆటో, స్కూటర్, నాలుగు విలువైన మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చేర్యాల ఎస్ఐ పీ. నీరేశ్‌తో కలిసి సీఐ ఎల్.శ్రీను మాట్లాడుతూ గంజాయి తాగుతూ యువత మత్తుకు బానిసవుతున్నారని, చేర్యాల పట్టణాన్ని గంజాయి విముక్తి పట్టణంగా చేయడానికి పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. ఎవరైనా గంజాయి తాగుతూ కనిపిస్తే సమాచారం అందించాలన్నారు.

సీఎంను కలిసిన గ్రంథాలయ చైర్మన్

నవతెలంగాణ-కౌడిపల్లి



సీఎం గెలిచిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, జిల్లా కాంగ్రెస్ యూత్ నాయకులు చంద్ర కృష్ణ గౌడ్, మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జిల్లాకు మొట్టమొదటిసారి రావడంతో వారికి మర్యాదపూర్వ కలిసి బొకే, శాలువాతో సన్మానించారు. సుహాసిని రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రంథాలయాలు మెరుగుపడతాయని ఆమె తెలిపారు. జిల్లాకు గ్రంథాలయాల అభివృద్ధి కోసం నిధులు ఇవ్వాలని కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ నాయకులు చంద్రం కృష్ణ గౌడ్ పాల్గొన్నారు.

చేనేత ఐక్య వేదిక మండల అధ్యక్షుడిగా సురేష్

నవతెలంగాణ-కోహెడ



తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన గోవిందు సురేష్‌ను నియామకం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ చేనేత పరిశ్రమ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్, ఉపాధ్యక్షుడు భగవాన్, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు ఉన్నారు.

దేశంలో అసమానతలకు కారణం మనుస్మృతి



నవతెలంగాణ-కోహెడ

దేశంలో అసమానతలకు కారణం మనుస్మృతి అని అంబేద్కర్ వాదులు, కుల సంఘ, ప్రజా సంఘాల నాయకులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మనుస్మృతి ప్రతులను దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మనుస్మృతులను తగులబెట్టి 98 యేండ్లు పూర్తయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు మంద మల్లేశం, వేల్పుల జయశంకర్, పిడిశెట్టి రాజు, వేముల శ్రీనివాస్, చేరాల మనోహర్, కొత్తూరి సదానందం, రాజు, సచిన్, నాగరాజు, చరణ్, రాచూరి మల్లేశం, కొత్తూరి కిష్టయ్య, బాలయ్య మైనార్టీ నాయకులు సయ్యద్ అరీఫ్, మహమ్మద్ ఉస్మాన్‌అలీ, తదితరులు పాల్గొన్నారు.

అంత్యోదయ నినాదంతో అండగా నిలిచిన వాజ్ పేయి



నవతెలంగాణ -దుబ్బాక

అంత్యోదయ నినాదంతో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన గొప్ప నాయకుడు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి అని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సత్తు తిరుమల్ రెడ్డి అన్నారు. బుధవారం వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. బస్టాండ్ ఎదురుగా 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని నిర్వహించారు. బస్టాండ్ పరిసర ప్రాంతాన్ని చీపురుపట్టి శుభ్రం చేశారు. బీజేపీ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షులు కిష్టమ్మగారి సుభాష్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకోజు ప్రవీణ్, ఎస్సీ మోర్చా దుబ్బాక ఉపాధ్యక్షులు టైగర్ ఆస రాజు,సీనియర్ నాయకులు గవ్వల రమేష్, గాజుల భాస్కర్, భాగ్యమ్మ, తిరుమల్, శ్రీకాంత్ యాదవ్ శ్రీశైలం, భాగ్యమ్మ,యాదవ రెడ్డి పలువురు పాల్గొన్నారు.

ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం ఆధ్వర్యంలో బుధవారం మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహార్ వాజ్‌పేయి శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయికృష్ణ హాస్పిటల్‌లోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మాజీ ప్రధానిగా నాలుగు దశాబ్దాలుగా దేశానికి ఎనలేని సేవలు చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగ్గిళ్ళ శ్రీనివాస్, మ్యాకల రజినీకాంత్‌రెడ్డి, కొండబత్తిని సతీష్, రామంచ రాంచంద్రారెడ్డి, పెర్యాల సాగర్‌రావు, ముంజ విద్యాసాగర్, జాలిగాం అనిల్, తదితరులు ఉన్నారు.

ఇథనాల్ పరిశ్రమ నిర్మాణ పనుల్లో ప్రమాదం

తలకు తీవ్ర గాయాలై కూలీ మృతి

నవతెలంగాణ-బెజ్జంకి



నిర్మాణ పనుల్లో జరిగిన ప్రమాదంలో కూలీ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గుగ్గీల్ల గ్రామ శివారులో నిర్మిస్తున్న గ్రీన్ పీల్డ్ బయో ఇథనాల్ పరిశ్రమలో మంగళవారం జరిగింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కేరి జిల్లా మద్యాన్ని గ్రామానికి చెందిన హల్దార్ రాజు(21) ఇథనాల్ పరిశ్రమ నిర్మాణ పనుల్లో కూలీగా పని చేస్తున్నాడు. పరిశ్రమలోని చిమ్ని నిర్మాణ పనుల్లో రాజు నిమగ్నమవ్వగా రక్షణ కవచం ఊడిపోవడంతో సుమారు 30 మీటర్ల ఎత్తు నుంచి నేలపై పడిపోయాడు. ఈ ప్రమాదంలో కూలీ తలకు తీవ్ర గాయాలవ్వగా చికిత్స నిమిత్తం సిద్ధిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందాడని నిర్ధారించినట్టు పోలీసులు తెలిపారు. మృతుని బావ బిట్టో విశ్వాస్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఏఎస్ఐ శంకర్ రావు తెలిపారు.

బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-సిద్దిపేట

మంత్రి పీఏ నంటూ బెదిరింపులకు పాల్పడిన ఓ వ్యక్తిపై సిద్దిపేట వన్ టౌన్‌లో కేసు నమోదు చేసినట్లు సీఐ వాసుదేవరావు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి పట్టణానికి చెందిన వైద్యుడు ప్రసాద్ గౌడ్‌కు కొన్ని రోజుల క్రితం పాతర్ల మహేశ్ అనే వ్యక్తి తాను మంత్రి (పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి) పీఏనని చెప్పి ఫోన్‌లో అకారణంగా బెదిరింపులకు పాల్పడ్డాడని తెలిపారు. ఈ మేరకు బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టామని సీఐ తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు. కేసుపై విచారణ చేపట్టినట్లు తెలిపారు.

ఘనంగా క్రిస్టమస్ వేడుకలకు

నవ తెలంగాణ నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంతోపాటు మండలంలో ఆయా చర్చిల్లో క్రిస్టమస్ వేడుకలను క్రైస్తవులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే ఆయా చర్చిలకు వెళ్లి క్రైస్తవులు క్రిస్టమస్ పండగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఏడుపాయల్లో సీఎంకు ఘన స్వాగతం

- అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం
- పాల్గొన్న మంత్రులు అధికారులు - వన దుర్గ మాతకు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-పాపన్నపేట





ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గామాతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏడుపాయల వన దుర్గమ్మ సన్నిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలకు శ్రీకారం చుట్టారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైద్య ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ, అటవీ, దేవాదాయ ధర్మాదాయ మంత్రి కొండా సురేఖలతో కలిసి ఏడుపాయలకు చేరుకోగా స్థానిక ఎమ్మెల్యే రోహిత్ రావు, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ బాబులు వేద పండితులు, బాజా భజంత్రీలు పూర్ణకుంభముతో స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు అర్చన, నిర్వహించారు. వీరికి మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు శాలువాతో సత్కరించగా వేద పండితులు వేద మంత్రాలతో వేదాశీర్వచనం చేశారు. ముఖ్యమంత్రికి కమిషనర్ శ్రీధర్ బాబు వన దుర్గ మాత జ్ఞాపికను అందజేశారు. అనంతరం మెదక్ నియోజక వర్గంలో రూ.409.58కోట్ల పనులకు శంకుస్థాపనలు చేశారు. ఏడుపాయల వన దుర్గ భవాని మాత ఆలయానికి విచ్చేసే ప్రధాన రహదారిని రెండు వరసల రోడ్డుతో పాటు డివైడర్ షెడ్ లైట్ల ఏర్పాటుకు రూ.35కోట్లతో పాటు మెదక్ జిల్లా కేంద్రంలో మహిళా స్త్రీ శక్తి భవన నిర్మాణం కోసం రూ.5 కోట్లు, గిరిజన తండాలకు రవాణా సౌలభ్యం రోడ్ల నిర్మాణం కోసం రూ.52.76కోట్లు, రూ.205కోట్లతో యంగ్ ఇండియా, ఇంటిగ్రెట్ పాఠశాల, ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణల కోసం రూ.7.4కోట్ల పనులకు శంకుస్థాపన చేశారు.

గ్రామాల అభివృద్ధికి సీఎంకు వినతి



అనంతరం ఆయనకు స్థానిక నాయకులు మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు కోసం వినతిపత్రాలను అందజేశారు. వారితో కరచాలనం చేస్తూ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగుతూ మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవ వేడుకలలో పాల్గొనేందుకు వాహనంలో పయనమయ్యారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీలు రఘునందన్ రావు, సురేష్ శెట్కార్, స్థానిక ఎమ్మెల్యే రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే హనమంత రావు, జూకల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రావు, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, నీలం మధు ముదిరాజ్, శ్రవణ్ కుమార్ రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, చీఫ్ సెక్రటరీ సంగీత,ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డితోపాటు వివిధ శాఖల అధికారులు స్థానిక నాయకులు జిల్లా కిసాన్ సెల్ అద్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పీసీసీ అధికార ప్రతినిధి శ్రీకాంత అప్ప, సుప్రభాత రావు, డిసిసి బి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, మెదక్ జిల్లా ఇన్చార్జి ఆంజనేయులు, దుబ్బాక ఇంచార్జీ శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట ఇన్చార్జి హరికృష్ణ, ప్రశాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గోవింద్ నాయక్, నాయకులు భూమయ్య, సతీష్, నరేందర్ గౌడ్, గౌస్, మహేష్ గుప్తా, రాము, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుక కమ్యూనిస్టులు

- ఎర్రజెండా లేకపోతే ప్రజా సమస్యలు చర్చకే రావు
- ఆహ్వాన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జే.మల్లికార్జున్
- మహాసభల కోసం విరాళాలు అందజేసిన ఏషియన్ పెయింట్స్ కార్మికులు

నవతెలంగాణ-పటాన్‌చెరు



ప్రశ్నించే గొంతుక కమ్యూనిస్టులని.. ఎర్రజెండా లేకపోతే ప్రజా సమస్యలు చర్చకే రావని సీపీఐ(ఎం)రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జే.మల్లికార్జున్ అన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల సందర్భంగా ఏషియన్ పెయింట్ కార్మికులు పటాన్‌చెరు పట్టణంలోని శ్రామికభవన్‌లో బుధవారం విరాళాలు అందజే శారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ.. దేశంలో ఎర్రజెండా లేకపోతే ప్రజా సమస్యలు చర్చకే రావన్నారు. ఎర్రజెండా ఉండడం వల్లనే చట్టసభల్లో ప్రజా సమస్యలపై నిలదీయడం జరుగుతుందని, పోరాటం చేయడం జరుగ ఎతుందన్నారు. ఎర్రజెండా లేకపోతే దేశంలో ప్రజల తరఫున, పేదల తరఫున ప్రశ్నించే వాళ్ళే ఉండరన్నారు. ప్రజలకు సంబంధించింది ఏ ఒక్క సమస్యను కూడా అడిగేవాళ్లు ఉండరని, అందుకే ఎర్రజెండా బలపడాలని, కమ్యూనిస్టులు ఉండాలన్నారు. కమ్యూనిస్టులు లేని దేశాలు ఎలా ఉన్నాయో ఒకసారి చూడాలని గుర్తు చేశారు. కమ్యూనిస్టులు బలంగా ఉన్నచోట, అధికారం ఉన్నచోట ఆయా దేశాలు అభివృద్ధి చెందుతున్నాయని, ప్రజల సమస్యలన్నీ పరిష్కారమ వుతాయన్నారు. వచ్చే నెల 25 నుంచి 28 వరకు జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. విరాళాలు అందజేసిన ఏషియన్ పెయింట్స్ కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య, ఏషియన్ పెయింట్ కార్మిక నాయ కులు మనీ రాజు,బిఎస్ రెడ్డి,రాజా, ముత్యాలయ్య, గట్టయ్య, జనార్ధన్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను పరిశీలించిన చైర్మెన్



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని ఐదో వార్డులో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను బుధవారం మున్సిపల్ చైర్మన్ దుర్గాప్పగారి అశోక్ గౌడ్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సీసీ రోడ్డు పనులను నాణ్యతతో చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ పరుశురాం రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మండల నాయకులు



నవతెలంగాణ-శివ్వంపేట

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేందుకు, మెదక్ చర్చి వందేళ్ల పండగ ఉత్సవాలు, ఏడుపాయల వన దుర్గాభవాని మాతను దర్శనం చేసుకునేందుకు బుధవారం మెదక్ పట్టణానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆధ్వర్యంలో శివ్వంపేట మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి, ప్రత్యేకంగా ఆహ్వానించారు. శివ్వంపేట పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి మెదక్ పట్టణానికి విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి, ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నవీన్ గుప్త మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి పనుల కోసం నిధుల మంజూరు గురించి సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశామని తెలిపారు.

బాధితులకు ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని జబ్బెరువు తండా గ్రామంలో రామావత్ చత్రుకు నందిగామ రోడ్డు ప్రమాదంలో కాళ్లు చేతులు విరిగిపోయాయి. ఈ విషయాన్ని లీల గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి వారి కుటుంబానికి రూ.5000లు, 25 కిలోల బియ్యం నెలకు సరిపడే నిత్యావసర సరుకులు అందజేశారు. అనంతరం నగరం గ్రామానికి చెందిన కేతావత్ గన్య గత కొన్ని రోజుల క్రితం అనారోగ్య కారణాలవల్ల చనిపోయాడు. వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5000ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు . ఈ కార్యక్రమంలో రమావత్ రాజు, మానవత్ బాబు, రాజు, రాము, కిషన్ మహేందర్, బాలాజీ, కిషన్, సురేష్, బాల్య, మారాజు, గుగులోతు జయల్ సింగ్ నేనా వత్తు సురేష్, రమావత్ రాజ్యు , గూగుల్ కిషన్, మహారాజ్ , గూగుల్ లోత్తు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

అగమ్యగోచరంగా ప్రజారోగ్యం

- కేసీఆర్ ప్రభుత్వంలో ప్రజారోగ్యానికి ప్రాధాన్యత
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు

నవతెలంగాణ-సిద్ధిపేట



ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అస్తవ్యస్తంగా ఉన్నాయని, కేసీఆర్ ప్రభుత్వంలో ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులు లబ్ధిదారులకు హరీశ్‌రావు పంపిణీ చేశారు.

అదేవిధంగా రూ.2లక్షల ఎల్‌వోసిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట వేశామని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అస్తవ్యస్తమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్లు బంద్ చేశారని, ప్రజా ఆరోగ్యం పడకేసిందన్నారు. ఏ ఆపద వచ్చినా తాను అందుబాటులో ఉంటానని, ప్రయివేట్ ఆసుపత్రిలో ఆర్థిక స్తోమత లేని నిరుపేద లకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు. వివిధ రూపాల్లో ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తున్నామని చెప్పారు. సిద్దిపేట నియోజకవర్గంలో 143 మందికి రూ.31.67 లక్షల విలువ చేసే చెక్కులని పంపిణి చేయడం జరిగిందన్నారు. ఎన్సాన్ పల్లి గ్రామానికి చెందిన కేమ్మసారం లక్ష్మి నిమ్స్‌లో చికిత్స కోసం అవసరమగు ఖర్చు కు రూ.2 లక్షల ఎల్‌వోసిని హరీష్ రావు అందజేశారు.

ఆటో కార్మికులకు అండగ ఆటో కో ఆపరేట్ సొసైటీ

సిద్దిపేట నియోజకవర్గంలోని ఆటో కార్మికుల కుటుంబానికి ఆటో కో ఆపరేట్ సోసైటీ అండగా నిలుస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆటో కార్మికుల కోసం ఈ సోసైటీ ఏర్పాటు చేసామని అన్నారు. ఆ సోసైటీ కి ప్రతి సంవత్సరం ఆటో కార్మికుల జీవిత బీమా కోసం డబ్బులు చెల్లిస్తామని, కార్మికుల చనిపోయిన, ప్రమాదం జరిగిన వారికి వారి కుటుంబానికి సోసైటీ అండగ ఉంటుందన్నారు. ఇప్పటికి 18మంది కుటుంబాలకు సోసైటీ అండగ నిలిచిందని, ఇటీవల నంగునూరు మండల కేంద్రం కి చెందిన మోతె రాజు మృతి చెందగా వారి కుటుంబానికి రూ.2 లక్షలు ఇన్సూరెన్స్ సోసైటీ ద్వారా మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

- ఆడపిల్లలకు స్కూటీలు ఎక్కడున్నాయి

నవతెలంగాణ-మెదక్



కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలను నమ్మించి మోసం చేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. మహిళల పట్ల ప్రభుత్వానికి నిర్లక్ష్యం, వివక్ష ఎందుకని ప్రశ్నించారు. బతుకమ్మ చీరల పంపిణీ రంజాన్ తోఫా క్రిస్మస్ గిఫ్ట్ ఎక్కడ ఉన్నాయని అడిగారు మెదక్ చర్చి ఉత్సవంలో పాల్గొనేందుకు వచ్చిన ఆమె క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ క్రిస్మస్ సందర్భంగా మెదక్ చర్చిని సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు నెలకు 2500 ఇస్తామని ప్రకటిస్తారని, కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామని ప్రకటన చేస్తారని ప్రజలు ఆశించారన్నారు. కానీ రేవంత్ రెడ్డి అలాంటి ఆలోచన చేయడం లేదని వ్యాఖ్యానించారు. మహాలక్ష్మీ పథకం కింద నెలకు రూ. 2500 చెల్లించకపోవడంతో ప్రభుత్వం ఆడబిడ్డలకు ఇప్పటికీ రూ. 30 వేలు బాకీ పడిందని వివరించారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు తక్షణమే స్కూటీల పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టాలని డిమాండ్ చేశారు.చక్కరి ఫ్యాక్టరీలను ఎప్పుడు తెరిపిస్తారని ప్రభుత్వాన్ని నిలదీశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంకా రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు.మెదక్‌కు నీళ్లు వచ్చే కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను ప్రభుత్వం నిలిపివేయడం దారు ణమన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేం దర్ రెడ్డి, ఎమ్మెల్సీలు శేరి శుభాష్ రెడ్డి, యాదవ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మెన్ లు మఠం భిక్షపతి, మేడే రాజీవ్ సాగర్, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఏం లావణ్య రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ లు కృష్ణ రెడ్డి, మామిళ్ళ ఆంజనేయులు వంజరి. జయరాజ్ ఆర్కే.శ్రీనివాస్ భీమరి కిషోర్, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్, పట్టణ పార్టీ కో కన్వీనర్లు లింగ రెడ్డి, కృష్ణ గౌడ్, జుబేర్ అహ్మద్, బీఆర్ఎస్ శ్రేణులు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

26, 27న విద్యుత్ సరఫరాలో అంతరాయం

- డిఈ రావుల కృష్ణయ్య , ఏడిఈ ఉపేందర్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్, అక్కన్నపేట మండలలో 132/33 కేవీ హుస్నాబాద్‌లో పవర్ ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచుటకు రెండు రోజులు మరమ్మతులు చేస్తున్నామని హుస్నాబాద్ డి ఈ రావుల కృష్ణయ్య, ఏడిఈ ఉపేందర్‌లు తెలిపారు. కావున ఈ నెల 26, 27 తేదిలలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు రైతులు సహకరించాలని వారు కోరారు. 132/33 కేవీ హుస్నాబాద్ సబ్ స్టేషన్ పరిధిలో (33/11కేవీ హుస్నాబాద్ పట్టణం, 33/11కేవీ ఐపీడీఎస్, 33/11కేవీ పందిల్ల, 33/11కేవీ ధర్మారం, 33/11కేవీ రామవరం, 33/11కేవీ గౌరవెల్లి, 33/11కేవీ గండిపల్లి, 33/11కేవీ అక్కన్నపేట, 33/11కేవీ తోటపల్లి, 33/11కేవీ పోతారం,33/11కేవీ కట్కూర్, 33/11కేవీ మిర్జాపూర్ పరిధిలో రైతులకు త్రీ ఫేస్ సప్లైలో అంతరాయం ఉంటుందన్నారు.

అడిగిన వారానికే అక్కన్నపేటకు ఆంబులెన్స్

- మంత్రి పొన్నంకు ధన్యవాదాలు

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో ప్రజలు అత్యవసర సమయంలో ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో తాజాగా మల్లంపల్లిలో జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కాశబో యిన రవి అక్కన్నపేటకు అంబులెన్స్ కావాలని కోరిన వెంట నే మంత్రి పొన్నం ప్రభాకర్ అక్కన్నపేటకు అంబులెన్స్ కేటా యించడం ఆనందదాయకమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య అక్కన్నపేట మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డిలు తెలిపారు. మారుమూల ప్రాంత మైన అక్కన్నపేట మంత్రి హయాంలో అభివృద్ధిలో దూసు కుపోతుందన్నారు. ఇప్పటికే తండాలకు రోడ్లు, ప్రతి గ్రామం లో మంచినీటి ట్యాంకులు, జిమ్ సెంటర్లు అనేకం అందిం చారన్నారు. అడిగిన వెంటనే సహకారం అందిస్తున్న మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు.

నవతెలంగాణ
నవతరం తెలుగు దినపత్రిక
2
సంగారెడ్డి
గురువారం | 26 డిసెంబర్ 2024 | www.navatelangana.com

జెన్కో 1104 యూనియన్ నాయకులకు సన్మానం



నవతెలంగాణ-చౌటకూర్

టీఆర్వీకెఎస్ యూనియన్ పోచంపాడ్ రీజినల్ తరుపున హాజరై జెన్కో కంపెనీ 1104 యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన వి.దుర్గా అశోక్‌ను, ఎంహెచ్ఎస్ రీజనల్ సెక్రటరీగా ఎన్నికైన ఎండి.నజీర్‌ను, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అండ్ జన్కో ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఎండి. జహంగీర్‌ను పుల్కల్ మండలంలోని సింగూర్ పవర్ హౌస్‌లో బుధవారం ఘనంగా సన్మానించారు. అనంతరం వారు ఇంకా ఉన్నతమైన పదవులు పొందాలని అభినందిచారు. ఈ కార్యక్రమంలో టీఆర్వీకేఎస్ రీజినల్ నాయకులు సల్మాన్ పాల్గొన్నారు.

చర్చి ఎదుట జెండా కడుతుండగా కరెంట్ షాక్

ఒకరు మృతి.. మరొకరి పరిస్థితి విషమం



నవతెలంగాణ-సిర్గాపూర్

చర్చి ఎదుట జెండా కడుతుండగా.. ప్రమాద వశాత్తు విద్యుత్ వైర్లకు తాకడంతో కరెంట్ షాక్‌కు గురై ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మరోకరి పరిస్థితి విషమంగా ఉన్నది. ఇంకో ఇద్దరు స్వల్ప గాయాల పాలయ్యారు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలంలోని ఖాజాపూర్‌లో బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని గ్రామంలోని చర్చి ఎదుట పలువురు జెండాను ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లకు జెండా తగలడంతో కరెంట్ షాక్ కొట్టింది. దాంతో రసోలం సోఫాన్(23) అనే యువకు డు అక్కడికక్కడే మృతి చెందాడు. దేవదాస్ పరిస్థితి విషమంగా ఉండడంతో సంగారెడ్డి ఆసుపత్రికి తరలించారు. మోహన్, బాలయ్యలు కూడా స్వల్పంగా గాయ పడ్డారు. కాగా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని మృతుని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

రేపు 'నిధి ఆప్కే నిఖత్ 2.0'

నవతెలంగాణ-పటాన్‌చెరు

భవిష్య నిధి సంస్థ ద్వారా సమస్యల పరిష్కారానికి ఈనెల 27న నిధి ఆప్కే నిఖత్ 2.0 నిర్వహించనున్నట్టు పటాన్‌చెరు ప్రాంతీయ భవిష్య నిధి కమిషనర్ విశాల్ అగర్వాల్ ఓ ప్రకటనలో తెలిపారు. రామచంద్రాపురంలోని బీహెచ్ఈఎల్ మెయిన్ ఎంట్రెన్స్ గేట్, నర్సాపూర్ మున్సిపాల్టీ, సంగారెడ్డి లోని జలభాగ్, జిల్లా కోర్టు వెనకాల గల కేంద్రాల్లో ఉదయం 9:30 నుంచి సాయంత్రం 5:45 గంటల వరకు శిబిరాలను నిర్వహిస్తామన్నారు. ఈ 3 కేంద్రాల్లో ఉదయం 9:30 నుంచి సాయంత్రం 5:45 గంటల వరకు శిబిరాలను నిర్వహిస్తాని తెలిపారు. భవిష్య నిధి గురించి సమస్యలు ఉన్న వారు ఈ 3 కేంద్రాలను సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు.



మనుస్మృతి పత్రాల దహనం

నవతెలంగాణ-జోగిపేట

భారత పార్లమెంటు సాక్షిగా డా.బీఆర్ అంబేద్కర్ బహిష్కరి ంచిన దళిత బహుజనుల రక్కసి అయిన మనుస్మృతిని తగలబెట్టిన సందర్భాన్ని గుర్తుచేసుకొని బుధవారం అందోల్ మండల పరిధిలోని నేడే గుంట చౌరస్తా వద్ద మనుస్మృతిని దహనం చేశారు. బ్రాహ్మనిజం అనే కుసంస్కృతి మనదేశ హిందూ సాంప్రదాయం కానేకాదు, ఒక మనిషి ఇంకో మనిషికి బానిస అనే సంస్కృతి మన భారత రాజ్యాంగానికి విరుద్ధమని వారన్నారు. గ్రంథాలు ఏవైనా వ్యక్తిగత అభివృద్ధికి విరుద్ధం అందుకనే మన భారత దేశంలోకి మళ్ళీ ఈ బ్రాహ్మనిజన్ని రానియ్యమన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బహుజన ప్రసాద్, కరుణాకర్, బాలరాజ్, మొగులేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



వాజపేయి శతజయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-మునూర్

మాజీ ప్రధానమంత్రి వాజపేయి శతజయంతి ఉత్సవాలను కర్ణం ఈశ్వారప్ప ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారుతిరెడ్డి, రాములు, అశోక్, రాజు, రాజగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పేదింటి పెళ్లికి పుస్తెమెట్టలు సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని రాళ్ళకత్వ గ్రామానికి చెందిన పేదింటి కుటుంబం ఒగ్గు శ్రీనివాస్ జయమ్మ ల కూతురు నవనీత వివాహానికి రాళ్లకత్వ గ్రామానికి చెందిన యువజన నాయకుడు సాయి గౌడ్ బుధవారం పుస్తె మెట్టలు స్వయంగా అందించారు. సామాజిక సేవా దృక్పథంలో భాగంగా ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సాయి యువసేన సభ్యులు పాల్గొన్నారు.



జోగిపేటలో శౌర్య యాత్ర

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలో బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో శౌర్యా యాత్ర, బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వాసవి కళ్యాణ మండపం నుంచి యాత్రను పట్టణ పురవీధుల గుండా కొనసాగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బజరంగ్ దళ్ అఖిలభారతీయ సంయోజక్ నీరజ్ దోనేరియా పాల్గొన్నారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ర్యాలీ అనంతరం యువకులతో త్రిశూల్ దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి యువకులు భారీగా హాజరయ్యారు.



జోగిపేటలో వాజ్‌పేయి జయంతి వేడుకలు

నవతెలంగాణ-జోగిపేట

మాజీ ప్రధాని వాజ్ పాయ్ జయంతి సందర్భంగా బుధవారం జోగిపేట పట్టణంలో బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశ ప్రధానిగా వాజ్‌పేయి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. ప్రభాకర్ గౌడ్, నాయకులు ప్రభాత్, సుమన్, శివశంకర్, గాజుల అనిల్, ఆంజనేయులు, సురేష్, రమేష్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

జిల్లా వ్యాప్తంగా బుధవారం రోజున క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే చర్చికి చేరకుని.. పాస్టర్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పలు చోట్ల కేకులు కట్ చేసి సంబురాలు జరిపారు.



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు పారిశ్రామికవాడలో క్రిస్మస్ వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో జరిపారు. పటాన్ చెరు మండలం పాటి గ్రామ చౌరస్తాలో గల మరనాత చర్చిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కరుణామయుడు ఏసుక్రీస్తు బోధనలు, జీవితం ప్రతి ఒక్కరికి అనుసరనీయమన్నారు. ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద పండుగ క్రిస్మస్ అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, నాయకులు వెంకటేష్, ధనరాజ్ గౌడ్, చర్చి నిర్వాహకులు భాస్కర్‌రావు పాల్గొన్నారు.

హత్నూర : మండలంలోని కాసాల, కొన్యాల, లింగాపూర్, హత్నూర, దౌల్తాబాద్, దౌలాపూర్, ముచ్చర్ల, రెడ్డిపాలెం తదితర గ్రామాల్లో భక్తిశ్రద్ధల మధ్య క్రిస్మస్ వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా రేవరెంట్ బి కాంతారావు గురులు, వాక్యోపదేశం అందజేశారు. వివిధ రకాల విద్యుత్ దీపాలతో సర్వంగసుందరంగా చర్చిలను అలంకరించి.. ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఉదయాన్నే ఊరేగింపు కార్యక్రమం అనంతరం చర్చిల్లో గురువులతో దైవారాధన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీ బైసాని విజయలక్ష్మి వెంకటేశం గుప్తా, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కోటంల వెంకటేశం, ఏ వి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శరత్ చంద్రాలు, హాజరై మాట్లాడారు. అనంతరం కేక్ కట్ చేసి సీట్లు పంచిపెట్టారు. పాస్టొరేట్ కమిటీ మెంబర్లు పాముల భాస్కర్, నాయికోటి ప్రభాకర్, పాముల స్వామియేల్, సాకలి సుభాష్, పాముల సాగర్, సంఘ పెద్దలు సంజీవరావు రొడ్డే లక్ష్మయ్య, అలెగ్జాండర్ తదితరులు పాల్గొన్నారు.

ఐడీఏబొల్లారం : బొల్లారం మున్సిపల్ పరిధిలో సెమీ క్రిస్మస్ వేడుకలను పలు చర్చిల్లో బుధవారం వైభవంగా నిర్వహిం చారు. విద్యుత్ దీపాల వెలుగులో చర్చిలను అందంగా అలంకరి ంచారు. గాంధీనగర్, చర్చ్ బస్తీ, పోచమ్మ బస్తి, మల్లన్న బస్తీ, బీసీ కాలనీల'లోని చర్చిలలో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విశ్వ మానవాళికి క్రీస్తు బోధనలు ఆదర్శనీయమన్నారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి సందేశాన్ని లోకానికి అందించడం జరుగుతుం దన్నారు. అనంతరం పాస్టర్'లతో కలిసి కేక్ కట్ చేశారు. ఏసు జీవిత గాధ పై చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ సంద ర్భంగా క్రైస్తవ సం ఘం ప్రతినిధులు వరప్రసాద్‌రెడ్డిని ఘనంగా సన్మానిం ఎచారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నర్సింహా రాజు, యువజన నాయకులు ప్రవీణ్ రెడ్డి, దిగంబర్, నవీన్, ఆయా చర్చిల పాస్టర్లు, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, మహిళలు, చిన్నారులు, స్థానికులు పాల్గొన్నారు.

జోగిపేట : జోగిపేటలోని ఆయా చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి వేడుకలు చేశారు. స్థానిక వాసవి నగర్ లోని చర్చిలో క్రిస్మస్ కేక్ కట్ చేసి పేదలకు గిఫ్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ ఉల్వాల మాధవి వెంకటేశం, చర్చి ఫాదర్ మాణిక్యం, మాజీ మార్కెట్ చైర్మన్ డి బి. నాగభూషణం, మాజీ సర్పంచ్ శంకరయ్య, నాయకులు చాపల వెంకటేశం, నర్సింహ రెడ్డి, దుర్గేశ్, లక్ష్మణ్, రాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

చౌటకూర్ : ఉమ్మడి పుల్కల్ మండలంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి గురువులు ఎం.రవికుమార్ మాట్లాడుతూ.. ఏసుక్రీస్తు జన్మం, ఆయన బోధనల గురించి చక్కగా వివరించారు. కాగా మెదక్ డయాసిస్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ టీ ఎస్. రవికుమార్ వారి కుటుంబ సభ్యులతో కలిసి క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రార్థన అనంతరం కేక్ కోసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు గాబ్రియల్, మాణిక్యం, అశోక్ కుమార్, రాజు, పురుషోత్తం, యూత్ సభ్యులు, సండే స్కూల్ పిల్లలు క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కోహిర్ : మండల పరిధిలోని కోహిర్, బిలాల్పూర్, దిగ్వాల్, కవేలి, గురుజువాడా, మదిరి, మాచిరెడ్డిపల్లితోపాటు వివిధ గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తును ఆరాధిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

సంగారెడ్డి : సంగారెడ్డి పట్టణంలోని న్యూ బస్టాండ్ రుక్మిణి థియేటర్ పక్కనగల మరనాత విశ్వాస సమాజంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాస్టర్ అమృత్ రాజ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యేసే మార్గం, యేసే సత్యం,యేసే జీవం అని అన్నారు. దేశ ప్రజలను సుఖశాంతులతో చూడాలని ప్రార్థించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ఫణిందర్, రవి, శివకుమార్, దీపక్, ప్రశాంత్, ప్రేమ్ కుమార్, చంద్రయ్య, సునందరావు, షడ్రక్, చంటి, మహేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.










సృజనాత్మకతతోనే వాస్తుశిల్పులుగా రాణిస్తారు

- సెయింట్ ఆంథోని విద్యార్థులకు గీతం

ఆర్కిటెక్చర్ అధ్యాపకుల ఉద్బోధ

నవతెలంగాణ-పటాన్‌చెరు

సృజనాత్మకతతోనే వాస్తుశిల్పులుగా రాణించగలరని, విభిన్న యోచనే ఈ రంగంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించడానికి దోహదపడుతుందని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అధ్యాపకులు అభిప్రాయపడ్డారు. సెయింట్ ఆంథోనీ జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం గీతంను సందర్శించారు. స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఇన్ ఛార్జి డైరెక్టర్ బందన్ కుమార్ మిశ్రా నేతృత్వంలోని అధ్యాపక బృందం అసిస్టెంట్ ప్రొఫెసర్లు స్నిగ్ధా రాయ్, అభిషేక్ సింగ్ వారితో సమావేశమై, సృజనాత్మక ప్రాజెక్టుల యొక్క సమగ్ర అవలోకాన్ని ఆ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు ఆకర్షణీయమైన ప్రదర్శనలను అందించి, నిర్మాణ విద్యలో గీతం వినూత్న విధానాలను ఆవిష్కరించారు. ఆ తరువాత, అంథోని విద్యార్థులు ఎగ్జిబిషన్ హాల్, మెటీరియల్ మ్యూజియంలను సందర్శించారు. చివరగా సెమినార్ హాలులో వారికి ఆర్కిటెక్చర్ విద్యపై మరింత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం విద్య, సృజనాత్మక నైపుణ్యాలను పెంపొందించడంలో గీతం నిబద్ధతను తెలియజేయడమే గాక, భవిష్యత్తులో ఆర్కిటెక్చర్ విద్యను అభ్యసించాలని అనుకునేవారిని ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు మిశ్రా వివరించారు. తాము ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని విశ్వసిస్తావని, వారి ప్రతిభ, ఆకాంక్షలను పెంపొందించే వాతావరణాన్ని అందించడానికి అంకితభావంతో కృషిచేస్తున్నట్టు చెప్పారు. అర్కిటెక్చర్ విద్యలో అగ్రగామిగా గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ పాత్రను, రేపటి వాస్తుశిల్పులను రూపొందించడంలో దాని అంకితభావాన్ని ఈ కార్యక్రమం నొక్కిచెప్పింది.




అక్రమ నిర్మాణాలు ఆపండి

ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్మాణాలు చేపడుతున్నారని రాళ్లకత్వ గ్రామస్తుల ఆదోళన

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని రాళ్లకత్వ గ్రామ శివారులో సర్వేనెంబర్ 286 అసైన్డ్ భూమిలో ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా అక్రమంగా పరిశ్రమలు క్రషర్ల పేరిట నిర్మాణాలు కొనసాగుతున్నాయని సదరు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు బుధవారం సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయంలో సంబంధిత అధికార యంత్రాంగం ప్రజా పక్షంగా గ్రామీణ జన జీవనానికి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదే విషయమై జిన్నారం మండల తహసీల్దార్‌కు ఇతర అధికార యంత్రాంగానికి విన్నవించినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి.. తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. కార్యక్రమంలో యువజన నేతలు ఆది రామకృష్ణ గణేష్ రవీందర్ బృందం పాల్గొన్నారు



భారత రాజ్యాంగమే దేశానికి రక్ష

- అణిచివేతలు అసమానతలే మను స్మృతి
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మానిక్

నవతెలంగాణ-సంగారెడ్డి

దేశానికి భారత రాజ్యాంగమే రక్షణ అని.. అణిచివేతలు అసమానతలే మనుస్మృతి అని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మానిక్ అన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో 'భారత రాజ్యాంగం-మనుస్మృతి' అనే అంశంపై సంగారెడ్డిలోని సుందరయ్య భవన్‌లో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.అశోక్ అధ్యక్షతన బుధవారం చర్చాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్ మాట్లాడుతూ.. దేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే రక్షా అని రాజ్యాంగం సకల సమస్యలకు పరిష్కారం చూపిందన్నారు. మధ్య యుగాలనాటి మనుస్మృతి సమాజంపై అనేక ఆంక్షలు విధించిందని, వర్ణ వ్యవస్థ తీసుకొచ్చిందన్నారు. శూద్రులపై మూడు వర్ణాలకు సేవ చేసేందుకే పుట్టారని వారిని విద్యకు దూరం చేసి ఎలాంటి హక్కులు లేకుండా చేశారన్నారు. వృత్తుల ఆధారంగా కులాలను విభజించిందని మనుస్మృతి ప్రకారం దేశం అసమానతలని ఎదుర్కొందన్నారు. కుల వివక్ష అంటరానితనం ఉండటం తో ఎలాంటి అభివృద్ధి పురోగతి లేని సమజాన్నే మనుస్మృతి కోరుకుంటున్నదన్నారు. 75 ఏండ్ల నుంచి నిర్విరామంగా ఈ దేశానికి దశ.. దిశ చూపెట్టింది భారత రాజ్యాం గం మాత్రమేనన్నారు. అలాంటి రాజ్యాంగాన్ని లేకుండా చేయాలని కుట్రలు చేస్తున్నారన్నారు. మనువాదుల కుట్రలను సాగనివ్వమని, రాజ్యాంగ పరి రక్షణ కోసం పోరాడుదామన్నారు. విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలో ఉండే విదంగా పోరాడుదామని ప్రభుత్వ రంగాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్ల కోసం పోరాడాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. నర్సిములు, యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు, కేజికేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. రమేష్ గౌడ్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరు బాలరాజు, సామజిక ఉధ్యమనాయకులు ఉదయ్‌లు మాట్లాడరు. కేవీపీఎస్ నాయకులు ప్రవీణ్, శ్రీకాంత్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



సీఎంకు స్వాగతం పలికిన వెంకటరెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్

మెదక్ పర్యటన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి తూప్రాన్ మండలం చెందిన కావేరిగారి వెంకట్ రెడ్డి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువా కప్పి స్వాగతం పలికారు. ఏడుపాయల వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద సీఎంకు ఘన స్వాగతం పలికారు. ఆయన వెంట సీనియర్ నాయకులు సర్పంచ్ ల ఫోరం మాజీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల మహిపాల్ రెడ్డి కూడా ఉన్నారు.



రాయితీపై మొక్కజొన్న విత్తనాలు

నవతెలంగాణ-మర్కుక్

జాతీయ ఆహార భద్రత మిషన్ - మొక్కజొన్న పథకంలో రాయితీ పై మండలంలోని రైతులకు బయో సీడ్ 9544 హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలు అందుబాటులో ఉంచటం జరిగిందని మండల వ్యవసాయ అధికారి యు.వసంతరావు తెలిపారు. మండలంలో పత్తి సాగు చేసి న కొంతమంది రైతులు పత్తిని తీసి వేసి మొక్కజొన్న పంట ను విత్తడం జరుగుతుందన్నారు. జాతీయ ఆహార భద్రత మిషన్ - మొక్కజొన్న పథకంలో భాగంగా రైతులకు బయో సీడ్ 9544 హైబ్రిడ్ మొక్కజొన్న 5 కేజీల ప్యాకెట్ పూర్తి ధర రూ.1375 గాను, రూ. 500 సబ్సిడీ పోగా రూ. 875 చెల్లించి విత్తనాలు పొందవచ్చని తెలిపారు. దీనికి గాను రైతులు తమ పట్టాదారు పాసుబుక్కు జిరాక్స్ , ఆధార్ కార్డ్ జిరాక్స్ తీసుకొని హనుమాన్ ఫర్టిలైజర్స్, గణేష్ పల్లి నందు నాన్ సబ్సిడీ డబ్బులు రూ. 875 చెల్లించి రాయితీ హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలు పొందాలని సూచించారు.

మెదక్ చర్చికి రూ.30 కోట్లు తెచ్చాను

- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

నవతెలంగాణ-మెదక్



ప్రఖ్యాత మెదక్ చర్చికి నిధులు గతంలోప ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదని తాను గెలిచిన తొలి ఏడాదిలోనే రూ.30 కోట్లు తీసుకొచ్చానని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. మెదక్ అభివృద్ధి చేసేందుకు శాశ్వత కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉన్నా అభివృద్ధికి పాటుపడలేదని ఆయన విమర్శించారు.

పుట్టు పంచలు కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు



నవతెలంగాణ-పాపన్నపేట

మండల కేంద్రమైన పాపన్నపేటలో బుధవారం సీనియర్ జర్నలిస్ట్ మోహన్ రాజు మనవల పుట్టు పంచల కార్యక్రమం నిర్వహించారు. పాపన్నపేటలోని ఒక ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమనికి పలువూరు ప్రముఖులు హాజరయ్యారు. మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, బీఆర్‌యస్ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి, పాపన్నపేట మాజీ జెడ్పీటీసీ సభ్యులు మల్లప్ప, మాజీ ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి. మండల పరిధిలోని వివిధ గ్రామాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు .

ఆటోను ఢీకొట్టిన బైకు

- గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించిన ఎస్పీ



నవతెలంగాణ-కౌడిపల్లి

ఆటోను బైకు ఢీకొ ట్టడంతో ఐదుగురికి గా యాలైన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బుధ వారం మెదక్ వైపు నుం చి చింతల్‌కు వెళ్తున్న ఆటోను బైక్ ఢీకొట్టింది. ఆటోలో ప్రయాణిస్తున్న అనిల్, తేజస్విని, వర్షిత, ఆరాధన, చిన్నారి శ్రీన జోష్‌లకు గాయాలయ్యాయి. ఉపరాష్ట్రపతి కార్యక్రమాన్ని ముగించుకొని మెదక్ వెళ్తున్న మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి కారు ఆపి గాయపడిన వారిని స్వయాన ప్రభుత్వ ఆసపత్రికి తరలించి చికిత్స చేయించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

నేడు కేకే భవన్‌లో కేవల్ కిషన్ 63వ వర్ధంతి

నవతెలంగాణ-మెదక్

ప్రజా ఉద్యమ నాయకుడు కామ్రేడ్ కేవల్ కిషన్ వర్ధంతిని నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మల్లేశం తెలిపారు. బుధవారం ఆయన సీపీఐ(ఎం) కార్యాలయంలో మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వీరినారి కా.చిట్యాల ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని ట్యూషన్ చెప్పే క్లాసులు ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. 63వ వర్ధంతిని గురువారం నిర్వహిస్తున్నామని చెప్పారు.

మన్నె కులం గుర్తింపు కోసం పోరాటం

- మండల సీనియర్ నాయకుడు మన్నే శంకర్

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



మెదక్ జిల్లాలో ఉన్న ఎస్సీలోని మన్నె కులం గుర్తింపు కోసం పోరాటం ముందుకు నడిపిస్తామని మన్నే కుల సంఘ హవేలీ ఘనపూర్ మండల సీనియర్ నాయకుడు శంకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీలలో ఉన్న మన్నె కులాన్ని గుర్తించకపోవడం,జిల్లాలో ఉన్న మన్నే కులస్తుల కోసం భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించి పోరాటాలు చేస్తామని తెలిపారు. జిల్లాలో ఉన్న మన్నె కులస్తులు తమ పిల్లల భవిష్యత్తు కోసం జరిపే పోరాటంలో అందరూ కలిసి రావాలని తెలిపారు.

ఏడుపాయల్లో అధికారుల నిర్లక్ష్యం

నవతెలంగాణ-పాపన్నపేట



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడుపాయల వన దుర్గ మాతను దర్శించుకోవడానికి వస్తున్నారని తెలిసి కూడా అమ్మవారికి ఉన్న బంగారు కిరీటం వివిధ రకాలైన బంగారు ఆభరణాలు అలంకరించడంలో నిర్లక్ష్యం వహించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దేవాదాయ కమిషనర్ శ్రీధర్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నా ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించారో అర్థం కావడంలేదని పలువురు భక్తులు, నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత నిర్లక్ష్యానికి కారణం ఈవో చంద్రశేఖర్ అని పలువురు ఆరోపిస్తున్నారు. అమ్మవారి ఆలయం కొబ్బరి మట్టలు, అక్కడక్కడ పూలతో అలం కరించి మమ అనిపించుకున్నట్టు నిర్లక్ష్యం కనిపించిందని పలువురు ఆరోపిస్తున్నారు. సీఎం వస్తేనే ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏడుపాయల దేవాదా య శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు నాయకులు భక్తులు కోరారు.

కేవల్ కిషన్ వర్ధంతిని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



మెదక్ జిల్లాలో ప్రజా ఉద్యమ నాయకుడిగా ప్రజల మనసులో ఆరాధ్య దైవంగా భావించే వ్యక్తి కామ్రేడ్ కేవల్ కిషన్ 63 వ వర్ధంతిని విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యుడు కే మల్లేశం కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కామ్రేడ్ కేవల్ కిషన్ ఉమ్మడి మెదక్ జిల్లాలో పేదలకు సాగు భూములు, ఇళ్లస్థలాలు పంచిన చరిత్ర ఉన్న మహా నాయకుడని అన్నారు.నాడు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి భూస్వాముల నుంచి లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని గుర్తు చేశారు. కుల వివక్ష, వెట్టి చాకిరి విముక్తి కోసం ఎన్నో పోరాటాలు చేశారని తెలిపారు.

వాజపేయి జన్మదిన వేడుకలు

- బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు జానకిరామ్ గౌడ్

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో భారత మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి వేడుకలను భారతీయ జనతా పార్టీ తూప్రాన్ మున్సిపల్ ప్రెసిడెంట్ భూమన్నగారి జానకిరామ్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం మాజీ ప్రధాని వాజపేయి అధికారంలో ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను దేశ ప్రజలకు అందించారని గుర్తుచేశారు. ప్రధానిగా సమర్ధవంతమైన పరిపాలన అందించారని, బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి వాజపేయి అణగారిన, అట్టడుగు వర్గాల కోసం ఎనలేని సేవ చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నాయకులు తాటి విట్టల్, రామన్‌గారి మహేష్ గౌడ్, కోటేశ్వరరావు, రాసమల్ల వెంకట్, మున్సిపల్ ఉపాధ్యక్షుడు పోతరాజు నాగరాజు, మధుసూదన్, బీజేపీ మాజీ మండల అధ్యక్షులు సిద్ధిరాములు యాదవ్, సిహెచ్.మల్లేష్ యాదవ్, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు









నవతెలంగాణ-మెదక్

క్రిస్మస్ పండుగ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్సీ కవిత కేక్ కట్ చేశారు. కల్వకుంట్ల కవిత జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఎం పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీలు శేరి సుభాష్ రెడ్డి, యాదవ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, వంజరి. జయరాజ్, మామిళ్ళ ఆంజనేయులు, ఆర్కే. శ్రీనివాస్ బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-టేక్మాల్

నిన్ను దూషించిన వారిని నీవు ప్రేమించినట్లయితే నీ పాపములను కడిగివేయబడునని యేసు చెప్పినట్లు బైబిల్ గ్రంథంలో వ్రాయబడిందని పాల్వంచ చర్చి నిర్మాణ దాత రేవరెట్ రాజు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని పాల్వంచ గ్రామంలో క్రిస్మస్ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రార్థనలో ఆయన మాట్లాడారు. ప్రపంచమంతా క్రీస్తు మార్గంలో నడవాలని ప్రపంచంలో ఎక్కువమంది ఎక్కువ దేశాలు దైవజనులే అని క్రీస్తు మార్గంలో నడుస్తున్నారని చెప్పారు. అనంతరం నూతన సంవత్సరాన్ని ఆహ్వానం పలుకుతూ ఆలయం ఆవరణములో కేకును కట్ చేసి అందరూ ఆనందాన్ని పంచుకున్నారు. మండల పరిధిలోని అన్ని చర్చిలకు మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ తన పేరుతో కూడిన కేకులను పంపిణీ చేశారు.

నవతెలంగాణ-మెదక్

ప్రతి ఒక్కరు నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించడం నీ శత్రువును క్షమించడం అలవర్చుకుంటే ఎంతో బాగుంటుందని పాస్టర్లు అబ్రహం, పౌలు తెలిపారు. బుధవారం జరిగిన ఏసుక్రీస్తు జన్మదినం పురస్కరించుకొని చర్చిలలో ప్రత్యేక ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. ఆయా పాస్టర్లు మాట్లాడుతూ చూపిన ప్రేమను క్షమాగుణాన్ని కలిగి ఉంటే ఎంతో బాగుంటుందన్నారు. ప్రజలను చెడు వ్యసనాల నుండి రక్షించడానికి ఏసుక్రీస్తు ప్రాణాన్ని పణంగా పెట్టాడన్నారు. ఏసుక్రీస్తు పర్వదినాన్ని పురస్కరిం చుకొని వేడుకలు నిర్వహించారు. క్రైస్తవులందరు ఉదయం నుండి కొత్త బట్టలు ధరించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పిండి వంటలు చేసుకున్నారు. చిన్న పెద్దలు గ్రామాల్లో ఉన్నటు వంటి చర్చిలకు ప్రత్యేక ప్రార్థనలల్లో చర్చిల పాస్టర్లు ఏసుక్రీస్తు లోకంలోని ప్రజల ప్రజలను చెడు వ్యసనాల నుండి రక్షించేం దుకు నరుని అవతారంలో భూమి పైకి వచ్చాడని చెప్పారు. ప్రతి ఒక్క క్రైస్తవుడు ఎలాంటి వ్యసనాల కు లోను కాకుండా తగు జాగ్రత్తలు తీసుకొని తన సహోదరుని పట్ల ప్రేమ దయా కరుణ క్షమాగుణం కలిగి ఉండాలని అందర్నీ పవిత్రమైన ప్రేమతో ఆదరించాలని సూచించారు. సి ఎస్ ఐ ఇండిపెం డెంట్ చర్చిలలో ప్రజలు కిక్కిరిసిపోయారు. మద్దెల మన య్య లింగాల సుధాకర్ లింగాల సిద్దయ్య తుడుము లచ్చ య్య దుర్గారి. సిద్దయ్య. రవి రమేష్ ఉడుం ప్రవీణ్. దుర్గారి. స్వామి పంబం కిష్టయ్య పంతం వెంకటి లు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అఆల య్, బలయ్ తీసుకున్నారు. ఈ కార్యక్రమాలలో సంఘ నాయకులు, తలారి స్వామి అరుణ్ , పురుషులు యవ్వనస్తులు, వృద్దులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-నిజాంపేట

యేసు క్రీస్తు పుట్టినరోజు వేడుకలను క్రిస్మస్ పండుగ ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో మండల పాస్టర్స్ అధ్యక్షులు పాస్టర్ మురళి థామస్ సుద్దనురి ఆధ్వర్యంలో ఫెయిత్ బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా ఆరాధనా కార్యక్రమాలు నిర్వహించారు. ఆంధ్రయ్య, తిమోతి ,అబ్రహం, విన్సెంట్, క్లీమెంటు పాల్గొన గా. ఇదే చల్మెడ గ్రామంలో పాస్టర్ రాజు ఆధ్వర్యంలో పెంట కోస్టాల్ చర్చి లో ఆరాధన కార్యక్రమాలు నిర్వహిం చారు. నందిగామ గ్రామంలో పాస్టర్ వినోద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్టీవెన్, దాసు, వినోదు, దేవదాస్, చంద్రం, దయాకర్, పాల్గొనగా. నస్కల్ నిజాంపేట గ్రామాలలో పాస్టర్ కాంతి రాజు ఆధ్వర్యంలో ఆరాధన కార్యక్ర మాలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆశీర్వాదం, బిక్షపతి, చంద్రం, ఇందిరా స్రవంతి, వినోద , పాల్గొన్నారు.

నవతెలంగాణ-శివ్వంపేట

మండల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అల్లీపూర్, కొత్తపేట, సీతారాంతండా, కొట్టాల, మగ్దుంపూర్, దొంతి, శబాష్ పల్లి,గుండ్లపల్లి, శివ్వంపేట, పలు గిరిజన తండాలలో గల చర్చిలలో క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించి, యేసునామ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మగ్దుంపూర్ బేతని సంరక్షణాలయంలో నిర్వాహకులు చిన్నారులతో కలిసి క్రిస్మస్ సంబరాలు నిర్వహించారు.



నవతెలంగాణ -వెల్దుర్తి

మానవాళికి ప్రశాంతత చర్చిలనే దొరుకుతుందని పాస్టర్లు సంఘ సభ్యులకు శాంతి మార్గ బోధనలు చేశారు. బుధవారం ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లో ఉన్న చర్చిలలో సంఘ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు రాక ఆసన్నమైందన్నారు. ఇహ లోక సంబంధమైన కోరికలు లేకుండా దురాశకు వెళ్లకుండా సాటి మనిషి పై కోపోద్రేకాలు లేకుండా జీవితాన్ని సాఫీగా కొనసాగించడానికి ప్రతి మానవుడు ఏకాగ్రతతో ముందుకు నడవాలని సూచించారు. మనసు ప్రశాంతత ఉండాలంటే చర్చికి వెళ్లి మంచి మనసుతో ఏసుక్రీస్తును ప్రార్థించుకోవాలని పాస్టర్లు సూచించారు. పాస్టర్లు బైబిల్‌లో ఉన్న క్రీస్తు మాటలను భక్తులకు బోధించారు. మండల పరిధి మానేపల్లి లో పాస్టర్ దినకరన్‌ను జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి ఆశీర్వదించి శాలువాలతో సన్మానించారు.

నవతెలంగాణ-అక్కన్నపేట





మనలను రక్షించేందుకే యేసుక్రీస్తు ఈ లోకానికి వచ్చాడని బేతెలు ప్రార్థన మందిరం పాస్టర్ మేకల దయాకర్ అన్నారు. బుధవారం అక్కన్నపేట మండలం నందారం గ్రామంలోని బేతెలు ప్రార్థన మందిరంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా చిన్నారులు నృత్యాలు చేస్తూ, పాటలు పాడుతూ కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం వితంతువులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ..దేవుడు తన సొంత కుమారుని పాప శరీరాకారముతో పంపి, ఆయన శరీరమందు మన పాపములను కడగివేసెందుకు మన కొరకు శిక్ష విదించబడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, మహిళలు, యువత, తదితరులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

మండల ప్రజలకు, క్రైస్తవ సోదర, సోదరీమణులకు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమా భావాన్ని, సేవాతత్పరతను , క్షమా గుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజన్నారు. పండుగను పురస్కరించుకుని క్రిస్టియన్ సోదరులందరికి శుభం చేకూరాలని ఆ ఏసు ప్రభును ప్రార్థించారు. కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.



యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికి లభించాలని, అందరూ సంతోషంగా జీవించాలని ప్రార్థించారు.

నవతెలంగాణ-మద్దూరు

క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మద్దూరు, దూల్మిట్ట, మండలాల్లోని అన్ని గ్రామాలలో క్రైస్తవ సోదరులు ఘనంగా క్రిస్మస్ పండుగను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా చర్చిలలో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని పాములపర్తి, మర్కుక్, దామరకుంట గ్రామాలలోని చర్చిలలో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాములపర్తి గ్రామంలోని ఆయా చర్చిలలో మండల బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని కేక్ కట్ చేసి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఇసాక్, మధు , గోపాల్,మోహన్, తదితరులున్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

వాడవాడలా బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారని ఎఫ్‌డీసీ మాజీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి అన్నారు. గజ్వేల్ పట్టణంలో ఫాదర్ రూబెన్ ఇంటిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో క్రిస్మస్ వేడుకల సందర్భంగా పేదలను ఆదుకుందని వారు గుర్తు చేశారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా దుస్తులను, నిత్యవసర వస్తువులను పంపిణీ చేసిన ఘనత గత ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వారిని పట్టించుకోవటం లేదని వారు విమర్శించారు. క్రిస్టియన్స్‌లో ఉన్న పేదల సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాస శ్రీనివాస్, ఆత్మ కమిటీ మాజీ అధ్యక్షుడు ఉడెం కృష్ణారెడ్డి, నాయకులు పాల రమేష్ గౌడ్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

క్రిస్మస్ సెలబ్రేషన్స్ ఘనంగా పురస్కరించుకొని తూప్రాన్ రోడ్డులోని సెంట్ పీటర్స్ టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సెలబ్రేషన్స్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా చిన్నారులు నృత్య ప్రదర్శన ఆట, పాటలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినం సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్షమాగుణం, శాంతి, కరుణ, సహనం, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవనగమనం, నేటికీ అందరికీ ఆచరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఫాదర్ ఫీలిక్స్ రజిని కరస్పాండెంట్ సేవియర్ ఉపాధ్యాయులు పిఈటి, యాజమాన్యం సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.









భారతీయుల మనసు గెలిచిన మహానేత వాజ్‌పేయి

-బీజేపీ మండల అధ్యక్షులు రాజా గౌడ్.

నవతెలంగాణ- రాయపోల్



పార్టీలకతీతంగా భారతదేశ ప్రజల మనసు గెలిచిన మహానేత అటల్ బిహారీ వాజ్ పయి అని రాయపోల్ మండల బీజేపీ అధ్యక్షులు రాజాగారి రాజా గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి భాగన్నగారి రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రం బీజేపీ కార్యాలయంలో అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాజ్ పేయి ప్రధాన మంత్రిగా కొనసాగుతున్నప్పుడే దేశాన్ని తన నాయకత్వంతో నవభారత నిర్మాణానికి బాటలు వేసిన నాయకుడన్నారు. భారతదేశ పదో ప్రధానమంత్రిగా, బిజెపి కురువృద్ధుడుగా, పార్టీ తొలి అధ్యక్షుడిగా కీర్తి గడించిన మహానేత, నేడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమన్నారు. వాజ్ పేయి శత జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. భారత దేశానికి వాజ్ పేయి అందించిన సేవలను గుర్తించి దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు. జీవితాంతం వివాదరహితుడిగా, నీతి నిజాయితీతో రాజకీయాల్లో కొనసాగిన నికార్సైన నాయకుడు వాజ్ పేయి అన్నారు. నేటితరం రాజకీయ నాయకులు వాజ్‌పేయిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నీల స్వామి, ఓబీసీ మండల అధ్యక్షులు నామసాని స్వామి, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు పుట్ట కరుణాకర్, సీనియర్ నాయకులు కృష్ణ, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం ఎజ్‌పేయి



నవతెలంగాణ-చేర్యాల : నేటి యువత అటల్ బిహారీ వాజ్ పేయిని ఆదర్శంగా తీసుకోవాలని నెహ్రూ యువ కేంద్ర ప్రతి నిధి దొమ్మాట రాజు అన్నారు. నెహ్రూ యువ కేంద్రం సహ కారంతో బుధవారం గుర్జకుంట వివేకానంద వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో సుపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దొమ్మాట రాజు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి దేశానికి అందించిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 25న గుడ్ గవర్నెన్స్ డేగా ప్రకటించిందని తెలి పారు. భారత దేశ ప్రజల కోసం పదవిని త్యాగం చేసిన ఘ నత వాజ్‌పేయికే దక్కిందని కొనియాడారు. ఆలోచనలను దేశాభివృద్ధి వైపు నడిపిన మార్గ దర్శకు డన్నారు. కస్తూర్బా గాంధీ విద్యా లయం ఇంచార్జి సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి పుస్తె మట్టెలు

నవతెలంగాణ -వెల్దుర్తి

మండల పరిధిలోని మానేపల్లి గ్రామానికి



చెందిన సంద్రు దుర్గమ్మ యాదయ్య దంపతుల కూతురు మాధవి వివాహానికి అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి పుస్తెమట్టెలను అందజేశారు. సేవా దృక్పథంతో మంచి మనసుతో నిరుపేద కుటుంబానికి బుధవారం పుస్తె మట్టలు అందించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు మండలం వ్యాప్తంగా చేస్తూ అందరిచేత మన్ననలను పొందుతున్నారు. గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి గ్రామ పెద్దలు శ్రీనివాస్, సుదర్శన్, సుధాకర్, మాజీ వార్డ్ మెంబర్లు చైర్మన్ పాల్గొన్నారు.

జాతర ఉత్సవాల్లో పాల్గొన్న ఆవుల రాజిరెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ , నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలకు పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బండ్ల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, సుధీర్ గౌడ్, పెంటయ్య పాల్గొన్నారు.

చేనేత ఐక్యవేదిక జిల్లా సలహాదారులుగా మార్కండేయులు

నవతెలంగాణ-సిద్దిపేట



తెలంగాణ చేనేత ఐక్యవేదిక సిద్దిపేట జిల్లా గౌరవ సలహాదారులుగా గోనె మార్కండేయులు నియామకమయ్యారు. ఈ మేరకు చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు వీర మోహన్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మార్కండేయులు మాట్లాడుతూ జాతి చైతన్యం కోసం, చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తానన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్ప చెప్పిన ఐక్యవేదిక రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-సిద్ధిపేట కలెక్టరేట్



సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీపీయూఎస్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కే. సాయి రెడ్డి, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్. రాష్ట్ర నాయకులు. అజిత్‌లు డిమాండ్ చేశారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం రోజున దీక్ష శిబిరానికి వచ్చి వారు మద్దతు ప్రకటించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులను క్రమబద్ధీకరించి న్యాయం చేయాలని, లేనియెడల సిద్దిపేట జిల్లాలో ఐక్యతను చూసి ప్రభుత్వం దిగి వచ్చేవరకు పోరాటం చేయాలని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం 15 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఎలాంటి చొరవ చూపడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బాలకిషన్, ప్రధాన కార్యదర్శి డ్యాగ నవీన్ కుమార్ , కరుణాకర్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ

4

సిద్దిపేట

గురువారం | 26 డిసెంబర్ 2024 | www.navatelangana.com

పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- కౌన్సిలర్ శ్యామల మల్లేశం యాదవ్

నవతెలంగాణ-గజ్వేల్



పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం ఇవ్వాలని మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు కౌన్సిలర్ శ్యామల మల్లేశం యాదవ్ అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని సంగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వారు పరిశీలించారు. ఇండ్లు లేని పేదలకు ఇండ్లు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల జాబితాను పరిశీలన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ఐదో వార్డులో ప్రతి పేద కుటుంబానికి ఇండ్ల మంజూరుకు కృషి చేస్తామన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి జరగాలని ఆయన కోరారు. గత ప్రభుత్వం పేదల కోసం ఎంతో కృషి చేసిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అదే మాదిరిగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు స్పెషలాఫీసర్ కృష్ణంరాజు, నాయకులు వాజిత్, ఇక్బాల్, జహీర్, మోసన్, అల్తాఫ్, తకి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు హరీశ్ రావు పరమార్శ

నవతెలంగాణ-సిద్ధిపేట



సిద్దిపేట పట్టణంలో పటేల్ పూరలో కౌన్సిలర్ వినోద్ గౌడ్ చిన్నమ్మ, గణేష్ నగర్‌లోని ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాస్‌లు ఇటీవల మృతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పరామర్శించి మనోధైర్యం కల్పించారు.

బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది

- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



బాధిత కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణానికి చెందిన బాధితురాలు శోభ కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు. పేదలకు సాయం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఒంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, వర్గల్ మాజీ ఎంపీపీ మోహన్, గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, మైనార్టీ నాయకులు మైనార్టీ నాయకుడు అజ్గర్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఏబీవీపీ రాష్ట్ర మహాసభలు



నవతెలంగాణ-సిద్ధిపేట

మూడు రోజుల నుండి జరుగుతున్న ఏబీ వీపీ 43వ రాష్ట్ర మహాసభ లు బుధవారంతో ముగి సాయి. జనమంచి గౌరీ శంకర్ స్ఫూర్తి జ్ఞాపికగా గౌరీజి యువ పురస్కారం అవార్డును సామాజిక రంగంలో, పేదలకు అన్న, వస్త్రధానాలు, పేద విద్యార్థుల చదువుకు ఆర్థిక సహాయం, పేద పిల్లల వివాహాలకు సహాయం చేసినందుకు హైదరాబాద్‌కు చెందిన ప్రపూర్ణ కిషోర్ దంపతులు అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నేషనల్ లేబర్ ఇన్స్టిట్యూట్ చీఫ్ అడ్వైజర్ ప్రజ్ఞా పరాండె పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. గౌరీజీ స్ఫూర్తిని, పనితనాన్ని మనము ప్రేరణగా తీసుకొని ముందుకు వెళుతూ, సమాజంలో మంచి కార్యక్రమాలను నిర్వహిస్తూ, విద్యార్థి పరిషత్‌ను ఒక సమాజ హిత విద్యార్థి సంఘంగా నిరూపించాలన్నారు.

అటల్ బిహారి చిత్రం వేసిన రామరాజు

నవతెలంగాణ-గజ్వేల్




భారత మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శత (100)వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రాన్ని సబ్బుబిళ్ళ మీద చిత్రించి ఘన నివాళి అర్పించారు గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రామకోటి రామరాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం తప్ప తన కోసం అయన ఒక్క రోజు కూడ జీవించాలని అనుకోలేదన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి మన దేశంలో ఉన్నందుకు గర్వ పడుతున్నానన్నారు. ఈ రోజు ఆయన మన మధ్య లేకపోయినా భారతదేశం ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో ఎప్పుడు ఉంటారన్నారు.

మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన చైర్మెన్లు

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



గజ్వేల్ మండల మాజీ ఎంపీపీ దాసరి అమరావతి శ్యామ్ మనోహర్ అత్తమ్మ దాసరి పోచమ్మ పరమపదించారు. బుధవారం విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్. సి.రాజమౌళి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం గజ్వేల్ మండలం సింగాటంలో మాజీ ఎంపీపీ అమరావతి శ్యాం మనోహర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రధాన సానుభూతిని తెలిపారు. పోచమ్మ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతునితో కోరుకున్నారు. వారి వెంట గజ్వేల్ 1వ వార్డ్ కౌన్సిలర్ బొగ్గుల చందు, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-కొండపాక

మండల కేంద్రానికి చెందిన జంజిరపు దుర్గయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ ఎన్ ఎస్. యు ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనీల్ రెడ్డిలు కల్సి దుర్గయ్య కుటుంబాన్ని పరామర్శించి, రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం, ఐఎన్‌టి యూసి జిల్లా అధ్యక్షులు రవీందర్ గౌడ్, జంజిరపు నర్సింలు, కొమ్ము బాను చందు, నాయకులు శ్రావణ్ ఉన్నారు.

గజ్వేల్‌లో అయ్యప్ప మహా పడిపూజ

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ పట్టణంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం నిర్వ హించిన ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్‌తో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ప్రతి ఏటా అయ్యప్ప మహా పడిపూజను నిర్వహిస్తున్నట్లు నిర్వాకులు శ్రీనివాస్ తెలిపారు. అయ్యప్ప భక్తులకు పడిపూజ ద్వారా గురుదక్షిణ అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. తమతో పాటు కుటుంబ సభ్యులు దైవ భక్తిలో పాల్గొన్నామని ఆయన తెలిపారు. అనంతరం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి తదితరులకు అయ్యప్ప మహా పడిపూజ ప్రసాదాన్ని వారు అందించారు.

మల్లన్న సాగర్ విలీనంపై నిర్వాసితుల ఎదురుచూపు

- ప్రభుత్వానికి నివేదిక పంపామని అంటున్న అధికారులు.
- నూతన మండలం ఏర్పాటుకు అడుగులు పడుతుందా?

నవతెలంగాణ-గజ్వేల్

మల్లన్న సాగర్ ముంపు గ్రామాలు గ్రామపంచాయతీలుగా ఉంచుతారా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో విలీనం చేస్తారా అనే అంశం ప్రభుత్వం ఇప్పటివరకు నిర్ణయం తీసుకోలేకపోతుంది. ప్రభుత్వ నిర్ణయం కోసం అధికారులు, మల్లన్న సాగర్ పరిధిలోని ఉన్న తాజా మాజీ ప్రజా ప్రతినిధులు ఎదురు చూస్తున్నారు. మల్లన్నసాగర్ పరిధిలో ఉన్న గ్రామ పంచాయతీలు కొందరు ప్రజాప్రతినిధులు ప్రజలు గ్రామపంచాయతీగా ఉండాలని కోరుకుంటుండగా, మరికొందరు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో విలీనం చేయాలని ఎదురు చూస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లోనే ఓ నిర్ణయం తీసుకుంటుందని అందరూ భావిస్తున్నారు. రాష్ట్రంలో కొన్ని మున్సిపాలిటీలను కార్పొరేషన్ స్థాయి పెంచి మరికొన్ని 15 కొత్త మున్సిపాలిటీలను ఏర్పాటు చేశారు.

గజ్వేల్ పట్టణంలో ఉన్న మల్లన్న సాగర్ కాలనీలో ఉన్న గ్రామపంచాయతీ విషయంలో ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వం ఒక ప్రక్రియను పూర్తి చేస్తున్నప్పటికీ స్థానికంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో 600 ఎకరాల్లో నిర్మించిన మల్లన్న సాగర్ కాలనీలో నివసిస్తున్న గ్రామ పంచాయతీల పరిస్థితిని ప్రభుత్వం పట్టించుకోవడంలేదనే చర్చ జరుగుతుంది. అంతేకాకుండా ఓటర్ ముసాయిదా సైతం ఇప్పటికీ ప్రకటించలేదు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మించేందుకు 14 గ్రామాలను గత ప్రభుత్వం ముంపునకు గురి చేసింది. ఆ గ్రామాలన్నీ గజ్వేల్ పట్టణంలోని సంగాపూర్ సమీపంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్మాణం చేపట్టింది. తొగుట మండలం ఏటిగడ్డ కృష్ణాపూర్, పల్లె పహాడ్, బంజేరుపల్లి, లక్ష్మాపూర్, వేముల గట్టు, తండా, కొండపాక మండలం సింగారం, ఎర్రవల్లి గ్రామాలను నిర్మాణం చేపట్టారు. 600 ఎకరాల్లో పునర్నిర్మాణం జరిగిన గ్రామాలు 2020-21 నుంచి గజ్వేల్ పట్టణంలోని నివాసం ఉంటున్నారు. ఇటీవల ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రజ్ఞాపూర్ గ్రామాన్ని పోస్ట్ ఆఫీస్ పిన్‌కోడ్ ప్రకటించారు. దాదాపు అన్ని గ్రామాల జనాభా 15 వేల పైగా ఉంది. సుమారు 14 వేల ఓటర్లు ఉన్నారు.

కొత్త మండలానికి పునాది పడేనా?

మల్లన్న సాగర్ 14 గ్రామాలతో గజ్వేల్‌లో కొత్త మండలం ఏర్పాటుకు పునాది పడుతుందా అనేది ప్రచారం జరుగుతుంది. మల్లన్న సాగర్ పరిధిలో పాటు ప్రస్తుతం గజ్వేల్ మండలంలోని కొన్ని గ్రామాలను కలుపుకొని గజ్వేల్ రూరల్ మండలంగా ఏర్పాటు చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతుంది. దీనిపై రెవెన్యూ అధికారులు ఎలాంటి స్పష్టమైన సమాచారం లేదని అంటున్నారు. ప్రభుత్వానికి నివేదిక పంపామని తమకు ఎలాంటి సమాచారం రాలేదని రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖ అధికారులు అంటున్నారు. ఒకవేళ గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ విలీనం చేస్తే ప్రస్తుతం 20 మున్సిపల్ వార్డులు ఉండగా అవి 35 వరకు పెరిగే అవకాశం ఉంటుందని సంబంధిత శాఖ అధికారులు తెలుపుతున్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో 55 వేల జనాభా ఉండగా మల్లన్న సాగర్ కాలనీ జనాభా 13 వేల వరకు ఉన్నారు. దీంతో మున్సిపాలిటీ స్థాయి సైతం పెరిగే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ నిర్ణయం కోసం మల్లన్న సాగర్ ప్రజలతోపాటు సంబంధిత శాఖ అధికారులు ఎదురుచూస్తున్నారు.



గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- కాంగ్రెస్ నాయకులు సిద్ది భూపతి గౌడ్

నవతెలంగాణ-మిరుదొడ్డి



కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే గ్రామాలు అభి వృద్ధి చెందాయని కాంగ్రెస్ నాయకులు భూపతి గౌడ్ అన్నారు. బుధవారం మిరుదొడ్డి మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో రైతులకు రుణమాఫీ సకాలంలో చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు బీఆర్ఎస్‌కు లేదని మండిపడ్డారు. పేద, బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత సీఎంతోనే సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీతో పాటు అనేక రకాలుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గ్రామీణ ప్రాంతానికి అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అవినీతిని నివారిం చేందుకే ముందస్తు చర్యలు చేపడుతున్నారన్నారు. అవినీతికి పాల్పడిన వారికి ప్రజలే గుణపాఠం చెప్తారని ఆయన తెలిపారు. దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెరుకు శ్రీని వాస్ రెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు. త్వరలో మహిళలకు రూ.4,000ల పింఛన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందన్నారు.

స్కూల్ వ్యాను దగ్ధం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

- వాహనానికి నిప్పంటించడంతో గ్రామస్తుల ఆందోళన

నవతెలంగాణ-మిరుదొడ్డి



దుబ్బాక నియోజకవర్గంలోని అక్బరుపేట- భూంపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు వాహనాలకు నిప్పంటించిన ఘటన చోటు చేసుకుంది. గుర్తుతెలియని దుండగులు అర్ధరాత్రి చేసిన పనికి గ్రామస్తులంతా ఉలిక్కిపడ్డారు. రెండు వాహనాలకు దుండగులు నిప్పంటించడంతో వాహనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రైవేట్ స్కూల్ పిల్లలకు సంబంధించిన వాహనాలకు నిప్పంటించడంపై గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారు. గ్రామస్థులు తెలిపన వివరాల ప్రకారం వీరారెడ్డి పల్లి గ్రామానికి చెందిన గోల్కొండ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అగుళ్ల రవికి సంబంధించిన ఒక టాటా ఏసీతో పాటు కారుకి గుర్తు తెలియని దుండగులు అర్ధరాత్రి పెట్రోల్ పోసి నిప్పంటించడంతో వాహనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. అర్ధరాత్రి మంటలు ఎగసిపడడంతో వెంటనే మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికి ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు వాపోయారు. గ్రామంలో ఇలాంటి ఘటనకు పాల్పడిన దుండగులను పోలీసులు కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. దుండగుల దుశ్చర్యతో నష్టపోయిన బాధితుడు రవిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అయ్యప్ప దేవాలయంలో తులసి మొక్కల పంపిణీ

నవతెలంగాణ-గజ్వేల్ : తులసి దివస్ సందర్భంగా గజ్వేల్‌లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తులసి వనంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తులసి మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అందరికీ తులసి దివస్ శుభాకాంక్షలు తెలిపి, ఎంతో మహిమగల తులసి మొక్కను పూజిస్తే పుణ్యం లభిస్తుందన్నారు. హిందువులు అత్యంత పవిత్రంగా పూజించే తులసి మొక్క ఎన్నో ఔషధ గుణాలు కలదని, శ్రీకృష్ణ తులాభారంలో తులసి దళం ప్రాముఖ్యత, ప్రతి సంవత్సరం నిర్వహించే తులసి దివస్ సందర్భంగా అయ్యప్ప దేవాలయం కమిటీ సభ్యులు అందరికీ ఉచితంగా తులసి మొక్కలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.



మృతుల కుటుంబాలను పరామర్శించిన హరీశ్ రావు

నవతెలంగాణ -నంగునూరు



మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందిన కుటుంబాలను బుధవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పరామర్శించారు. పాలమాకుల గ్రామంలో ఎల్లంకి మాధవ రెడ్డి భార్య సులోచన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అంక్షాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ బొంగోని శ్రీనివాస్ తండ్రి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. రాంపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు రాగుల సారయ్య,ఎడ్ల సోమిరెడ్డి,సొసైటి చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి, ఆయా గ్రామాల తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

రోడ్డు విస్తరణలో ఇల్లు పోయింది..చలి, వర్షానికి ప్రాణం పోయింది...

నవతెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ పట్టణం కోట మైసమ్మ రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన బాధితురాలు బుధవారం చలికి ప్రాణాలు వదిలింది. ఇందిరా పార్క్ కోట మైసమ్మ రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన బాధితురాలు నాగు బాయ్‌కి నిల్వ నీడ లేకపోవడంతో కూలిపోయిన ఇంటిలోని కొంత భాగంగా అందులోనే జీవిస్తున్నారు. బుధవారం తెల్లవారుజాము నుం చి కురుస్తున్న వర్షంతోపాటు చలికి వణుకు పట్టి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. గత వారం రోజులుగా చలి ఉష్ణోగ్రతలు పడిపోవడంతో ఆమె వణుకు బట్టి అందు లోని తల దాచుకుంటుంది. దీంతో చివరకు ప్రాణాలు వదిలింది. ఆమె అంత్యక్రియలు నిమిత్తం ఆరెకటికి సూర్య వంశం సంఘం నాయకులతో పాటు గజ్వేల్ మాజీ ఎంపీపీ నాయిని యాదగిరి రూ1000, స్థానిక కౌన్సిలర్ మామిడి శ్రీధర్ రూ 2000 రూపాయలను ఆర్థిక సాయం అందిం చారు. ఆరెకటిగా సంఘం తరవున ఆమె అంత్యక్రియలను నిర్వహించారు.

ఏడు సంవత్సరాలైనా ముందుకు సాగని రోడ్డు..

గజ్వేల్ పట్టణం ఇందిరాపార్క్, కోట మైసమ్మ రోడ్డు కిలోమీటర్ల మాత్రమే విస్తరణ పూర్తి చేయలేక అధికారులు ఇండ్లను కూలగొట్టి వదిలిపెట్టారు. రోడ్డు విస్తరణలు ఇల్లు సగం కోల్పోయిన వారు అందులోనే కాలం గడుపుతున్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా ఈ రోడ్డు ముందుకు సాగలేక పోయింది. ఇప్పుడున్న ప్రభుత్వం సైతం ఆ రోడ్డు విషయంలో ఏడాది గడుస్తున్నా ముందుకు సాగడం లేదు. కోర్టు కేసులపేరిట కాలయాపన జరుగుతుంది. చివరకు అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం మూలంగా చలికి వర్షానికి ఓ నిండు ప్రాణం బలైంది. దీంతో పట్టణ ప్రజలు పాలకవర్గాలపై దుమ్మెత్తి పోస్తున్నారు.

మనుస్మృతిని దగ్ధం చేద్దాం...సమానత్వాన్ని చాటుదాం

- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



మనుధర్మశాస్త్రం ముసుగులో రాజ్యాంగంపై విషప్రచారాన్ని తరమికొట్టాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి అన్నారు. బుధవారం 98వ మనుస్మృతి దహన దినోత్సవంలో అనంతరావుపల్లిలో మనుస్మృతి దగ్ధం చేశారు. ప్రతిభ ఉంటే మనువాదులకే ఉండాలి తప్పా, శూద్ర అతిశూద్ర బహుజన సమాజానికి మనుధర్మ శాస్త్రం ప్రకారం ఉండకూడదన్నారు. బారతదేశంలో తరతరాలుగా మానవహక్కులను మనుధర్మ శాస్త్రం హరించిందన్నారు. ఈ శాస్త్రం ప్రకారం కుక్కలకు,పశువులకు మంచినీరు తాగడానికి ప్రవేశం ఉన్నదికాని, సాటి మనిషికి లేని విధంగా మనుధర్మం శాస్త్రం చేసిందన్నారు. మంత్రులే ముఢనమ్మా కాలను పాటిస్తూ మనువాదాన్ని అచరిస్తున్నార న్నారు. వీటిని నీలదియాల్సిన బహుజన నాయకులు సైతం వారికి వత్తాసు పలకడం సరికాదన్నారు. అలా చేసి మన కంట్లో మనమే పొడుచుకొకుండా శత్రువుపై యుద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత యువనా యకులు కొప్పురవి, దాసరి రజినికాంత్, గొల్ల మల్లయ్య, దార రాజు, గద్ద స్వామి, దాసరి కొటయ్య, గద్ద భూమవ్వ, పైడి లక్ష్మినర్సు, దార నాగరాజు,పెర్క కరుణాకర్, గద్దరాజు, సిద్దం కనుకరాజు, దార నాని, దార పవన్ పాల్గొన్నారు.

మాతృభూమికి జీవితాన్ని అంకితం చేసిన వాజ్‌పేయి

నవతెలంగాణ-గజ్వేల్



మాతృభూమికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడు వాజ్‌పేయి అని బీజేపీ రాష్ట్ర నాయకులు గురువా రెడ్డి, వెంకట్ రమణలు అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కంటే దేశమే ముఖ్యమన్న జాతీయ వాది, దేశాభివృద్ధికి బాటలు పరిచిన నాయకుడు అటల్ బీహార్ వాజ్ పేయి అని పట్టణ బీజేపీ అధ్యక్షుడు మనోహర్ యాదవ్ అన్నారు. గజ్వేల్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో యెల్లు రాంరెడ్డి, నలగామ శ్రీనివాస్, బీజేపీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కూడిక్యాల రాములు, నాయకులు, మండలాల అధ్యక్షులు అశోక్ గౌడ్, సంపత్ రెడ్డి, ఐలయ్య యాదవ్ బీజేపీ నాయకులు ఉప్పల మధుసూదన్, పెండ్యాల శ్రీనివాస్ సుమతి, మార్కంటి ఏగొండ, మాడ్గురి నర్సింహా ముదిరాజ్, నాయిని సందీప్, నాగు ముదిరాజ్, అయిల మహేందర్, చెప్యాల వెంకట్ రెడ్డి, మైస విజయ్, అరవింద్, భాస్కర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, హరి కుమార్, సంఘేం కరుణాకర్, కుంకుమ రాణి, మంతురి మమత, దయాకర్ రెడ్డి, నవీన్ రెడ్డి, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు ఘన స్వాగతం పలికిన బండారు

నవతెలంగాణ-గజ్వేల్



ఏడుపాయల దేవస్థానాన్ని దర్శిం చుకున్న సీఎం రేవంత్ రెడ్డిని, మంత్రి దామోదర్ రాజనర్సింహను పిసిసి అధికార ప్రతినిధి గజ్వేల్ ప్రాంత కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారు శ్రీకాంతరావు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాయిని యాదగిరి, తీగుల్ మాజీ సర్పంచ్ సీనియర్ నాయకుడు కప్పర భాను ప్రకాష్ రావు, మూలుగు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా, లీగల్ సెల్ నాయకులు గోపాల్ రావు కిసాన్ సేల్ నాయకులూ సింగం రాజు యాదవ్, నాయకులూ బాబా,యువజన కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి, కృపనందం, ఎస్సీ సేల్ జగదేవాపూర్ నాయకులూ రతన్, తిరుపతి, బూపల్ రెడ్డి, జాని ప్రవీణ్,రవి నల్ల శ్రీను,నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులూ పాల్గొన్నారు.

18వ వార్డులో ఘనంగా క్రిస్మస్

నవతెలంగాణ-సిద్ధిపేట



పట్టణంలోని 18వ వార్డులో క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు అడ్డగట్ల శేఖర్, కాంగ్రెస్ నాయకులు దరిపల్లి చంద్రం మాట్లాడుతూ శాంతియుత జీవితాన్ని ప్రతి ఒక్కరూ కొనసాగించాలన్నారు. పండుగలు ప్రజల మధ్య ఐకమత్యాన్ని పెంచుతాయన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్స్, క్రిస్టియన్‌లు, వార్డు నాయకులు పాల్గొన్నారు.

నిరుపేద వధువుకు పుస్తె మట్టెలు

నవతెలంగాణ-కొమురవెల్లి



మండలంలోని గౌరయపల్లి గ్రామానికి చెందిన పేదింటి అమ్మాయి శ్రీలత మానసిక వికలాంగురాలు. తల్లిదండ్రులు లేరన్న సమాచారం తెలుసుకున్న బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి బుధవారం పుస్తె మట్టెలతో పాటు రూ రూ.5000ల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ నిరుపేద అమ్మాయికి తమ వంతు సహకారంగా నిలవాలని పుస్తె మట్టెలు, ఆర్థిక సహాయాన్ని అందజేశామన్నారు. ఎన్ని ఆస్తులు సంపాదించినా, నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడంలో ఎంతో సంతోషం కలుగుతుందన్నారు కష్టాలలో ఉన్న వారికి సహాయం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల నాయకులు చల్ల నరసింహ రెడ్డి,ఏర్పుల మహేష్, వెంకట్, గ్రామ యువకులు భాష జానీ, కిషన్, తదితరులు పాల్గొన్నారు

పురుగుల మందు తాగి యువకుడు మృతి

నవతెలంగాణ-బెజ్జంకి



అప్పుల బాధతో పురుగుల మందు తాగి యువకుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రావుల జనార్ధన్(30) నూతన ఇళ్లు నిర్మాణం చేపట్టాడు. ఇళు నిర్మాణానికి చేసిన అప్పులు తీర్చలేక తన ఇంటి వెనుక ప్రాంతంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య రేవతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఏఎస్ఐ శంకర్ రావు బుధవారం తెలిపారు.

నేటి యువతరానికి ఆదర్శం కేవల్ కిషన్

- యువత గుండెల్లో చెరిగిపోని యువ తార
- వర్ధంతి రోజే పండుగ చేసుకునే గొప్ప యోధుడు
- మెతుకు సీమలో ఎర్రజెండా మార్గదర్శకుడు కామ్రేడ్ కేవల్ కిషన్



నవతెలంగాణ-మెదక్ డెస్క్

మెదక్ జిల్లాలో భూస్వాములకు వ్యతిరేకంగా ప్రజాపోరాటంలో ఉదయించిన ఎర్ర మందారం కామ్రేడ్ కేవల్ కిషన్.. ప్రజల నుంచి దూరమై 64 సంవత్సరాలు అవుతున్నా నేటికీ ఆయన వర్ధంతి సందర్భంగా కేవల్ కిషన్ చనిపోయిన స్థలం వద్ద ప్రజలందరూ ఒక పండుగ జరుపుకోవడం అతని గొప్పతనానికి నిదర్శనం. చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలందరూ కలిసి ఇళ్లల్లో గొప్ప పండుగ జరుపుకోవటం ఆనవాయితీగా వస్తుంది.

ప్రపంచ చరిత్రలో ఏ వ్యక్తి అయినా చనిపోయిన రోజు దండలు వేసి నివాళులు అర్పిస్తారు. కానీ కామ్రేడ్. కేవల్ కిషన్ వర్ధంతి సందర్భంగా ఎడ్లబండ్లతో జాతర నిర్వహించడం గొప్ప విశేషం. తన పేరును నిత్యం స్మరించుకుంటూ ఉంటారు. కేవల్ కిషన్ పేరును చాలా గ్రామాల్లో తమ పిల్లలకి పేర్లు పెట్టుకుంటారు. అలాగే పిల్లలకి సమస్యలు ఏదన్నా ఉంటే కేవల్ కిషన్ సమాధుల దగ్గరికి వచ్చి చెప్పుకుంటే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలందరూ విశ్వసిస్తారు.

ఎనిమిదో తరగతి నుంచి విద్యార్థి సమస్యలపైన, యువజన సమస్యలపైన,ప్రజా సమస్యల పైన అవగాహన ఉన్న మహనీయుడు. తన 35 సంవత్సరాల జీవితంలో 20 సంవత్సరాల పాటు బాల్యం చదువు. అలాగే గ్రామాల్లో భూస్వాములకు వ్యతిరేకంగా జరిగే పోరాటమే చూసి, హైదరాబాద్‌లో డిగ్రీ చదివిన తర్వాత గ్రామాల్లోకి వచ్చి జోగిపేట పట్టణంలో మొట్ట మొదటి ఆంధ్ర మహాసభలో పాల్గొని కేవల్ కిషన్ తెలుగు భాషను కాపాడుకోవడం కోసం పరితపించే వారు. దున్నేవాడిదే భూమి అంటూ భూపోరాటాన్ని గ్రామ గ్రామాన ప్రారంభించారు.

ప్రజా పోరాటాల ద్వారా సమస్యల పరిష్కారం అవుతాయని, గ్రామాల్లో దోపిడికి గురవుతున్న ప్రజలకోసం పోరాటం చేస్తున్న క్రమంలో కేవల్ కిషన్ గారి కొరకు ప్రత్యేకమైన అప్పటి బెటాలియన్ దళాలు సుమారు 200 మందితో ప్రతి గ్రామంలో ఉండేది. కిష్టంపేట గ్రామంలో చెరువు కట్టని తీసివేయాలని భూస్వాములు కట్టని ధ్వంసం చేసే సమయంలో కట్ట పైన పడుకుని మొదటగా తనపై నుంచి వాహనాలు తీసుకెళ్లాలంటూ అక్కడ పోరాటం చేయడంతో కలెక్టర్ స్వయంగా కిషన్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించారు.

1951 మొట్ట మొదటి ఎన్నికల్లో మెదక్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి 200 ఓట్ల తేడాతో ఓడిపోవడం జరిగింది.అయినా ప్రజల కోసం పోరాటం మాత్రం ఆపకుండా ప్రజల కోసం పని చేసిన వ్యక్తి పోరాటంతో పాటు రాజ్యాంగం ద్వారా పేదలకు అందాల్సిన సంక్షేమ ఫలాలు ప్రజలకు ఇవ్వాలని, పోరాటం ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేసి గ్రామాల్లో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం చేశారు. రాజ్యాంగం ద్వారా ప్రజలకు రావాల్సిన అవకాశాలు హక్కులకోసం కలెక్టర్‌తో చర్చలు జరిపిన సందర్భాలు చాలా ఉన్నాయి.

ప్రజల కోసం పనిచేసిన ఎర్రమందారం అస్తమించిన రోజు డిసెంబర్ 26. నేటికీ తన త్యాగాన్ని గుర్తించుకోవడం జరుగుతుంది. కేవల్ కిషన్‌కు నిజమైన నివాళి ఎప్పుడు అంటే దోపిడికి గురవుతున్న ప్రజలు చైతన్య వంతుల్ని చేసి పోరాటం వైపు తీసుకు వెళ్ళి నప్పుడు మాత్రమే నిజమైన నివాళి.



కామ్రేడ్ కేవల్ కిషన్‌ను స్ఫూర్తి తీసుకొని పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా, ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవడం కోసం,రైతాంగాన్ని కాపాడడం కోసం మనం ఉద్యమించాలి. అప్పుడే కామ్రేడ్ కేవల్ కిషన్‌కు నిజమైన నివాళి, 64 వ వర్ధంతి సందర్భంగా.

వ్యాసకర్త :- ఆర్. అరవింద్
అడ్వకేట్. చింతమడక సిద్దిపేట

ఘనంగా ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు











లోకరక్షకుడు యేసుక్రీస్తు అందరికి ప్రేమ పంచుతాడు

నవ తెలంగాణ-నర్సాపూర్

లోక రక్షకుడైన ఏసుక్రీస్తు ప్రతి ఒక్కరికి ప్రేమను పంచుతాడని లోగోస్ గాస్పల్ మినిస్ట్రీస్ చర్చ్ నిర్వాహకులు హనోక్ కృష్ణ హెప్సిబా రేణుక అన్నారు. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలోని లోగోస్ గాస్పెల్ మినిస్ట్రీస్ చర్చ్ ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై భక్తుల మధ్య నిర్వాహకులు కేక్ కట్ చేసి జన్మదినం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఏసుక్రీస్తు మార్గంలో నడవాలని దైవభక్తితో ప్రతిరోజు ప్రార్థనలు చేసి ఆరాధ్యదేవుడైన ఏసుక్రీస్తు ఆశీర్వాదం ఎల్లప్పుడూ పొందాలని వారు గుర్తు చేశారు. మనం చేసే ప్రతి పని వెనకాల ఏసుప్రభు దీవెనలు ఉంటాయని వాటిని మనం సక్రమంగా నిర్వహించి మన పనులు మనం చేసినప్పుడే దైవభక్తి కలిగి ఉంటుందన్నట్టు వారు అన్నారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన ఏసుప్రభు పుట్టిన పాకను చూసి భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభు గౌడ్, యాదయ్య, లాజర్, గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ తూప్రాన్

తూప్రాన్ మండలంలోని ఘనపూర్ షాలేము మందిరంలో పాస్టర్ డి.సామెల్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రార్థన మందిరంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ క్రిస్మస్ వేడుకల్లో జి.మహేష్, డి.అశోక్, డి.సాల్మన్ రాజు, డి.అనన్య , జి.మమత, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- రాయపోల్

ఏసు క్రీస్తు జన్మదినం సందర్భంగా నిర్వహించే క్రిస్టమస్ వేడుకలు బుధవారం రాయపోల్ మండల పరిధిలోని క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. క్రిస్టమస్ వేడుకలకు మండల పరిధిలోని రాయపోల్, తిమ్మక్ పల్లి, అనాజిపూర్, కొత్తపల్లి, రామారం, వడ్డేపల్లి, బేగంపేట, ముంగాజ్ పల్లి, ఆరేపల్లి, పలు గ్రామాలలో గ్రామాల్లోని చర్చిలో అంగరంగ వైభవంగా సుందరంగా విద్యుద్దీపాలతో అలంకరించారు. ఏసుక్రీస్తు పుట్టిన రోజు క్రైస్తవులు ఎంతో ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం నుండి చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేయడానికి సిద్ధం చేసుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి పిల్లలు పెద్దలు అందరూ కలిసి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని ఉత్సాహంగా క్రిస్టమస్ వేడుకలు నిర్వహించుకున్నారు.

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంలోని షాలేము ప్రార్థన మందిరంలో బ్రదర్ అందె విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పేదలకు చీరలను పంపిణీ చేశారు.సుమారు 150 మంది పాల్గొని పాటలు పాడుతూ ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.చిన్నారులతో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో కుమార్ ప్రభాకర్, జోసెఫ్, హనోక్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలో అయా గ్రామాల్లోని చర్చిల్లో క్రిస్మస్ పండుగ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని సీయోను ఏవాంజీకల్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ పండుగ వేడుకలకు రాష్ట్ర ఆహార భద్రత మండలి సభ్యుడు ఓరుగంటి ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరై సహోదరి మిరియం,పోస్టర్ విక్కీ,చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.లక్ష్మీపూర్ గ్రామంలో క్రీస్తు సంఘం చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అయా గ్రామాల చర్చి పాస్టర్లు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సాకి ఆనంద్



నవతెలంగాణ-సిద్దిపేట

క్రిస్టమస్ పండుగ సందర్భంగా మెదక్ కు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డిని సిద్దిపేట పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాకి ఆనంద్ కలిసి మెమెంటోను అందించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు, తదితరులు పాల్గొన్నారు.

పుస్తె మట్టెలు అందజేత

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రానికి చెందిన బండారి లక్ష్మి- నర్సింలు కూతురు సౌజన్య వివాహానికి లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్‌ను పుస్తె మట్టెలు ఇవ్వాలని కోరగా వెంటనే స్పందించి వారి వివాహానికి హాజరై వారికి పుస్తె మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తె మట్టెలను అందజేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో రామావత్ రాజు, మాలావత్ బాబు, రమావత్ రాజ్య, బండారి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన బక్కి వెంకటయ్య



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రానికి చెందిన బండారి లక్ష్మీ -నర్సింలు కూతురు సౌజన్య వివాహం బుధవారం జరుగగా, ఈ వివాహానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎవరైనా పరిచయస్తులు శుభకార్యాలకు ఆహ్వానం ఇచ్చినట్లయితే వెంటనే ఆయన హాజరవుతారు. ఆపద సమయాలలో కూడా ఎంతోమంది దళితులను, బీసీలను ఆదుకుంటారు.

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్.

నవ తెలంగాణ- దౌల్తాబాద్ : సైబర్ నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో సైబర్ నేరాల పట్ల అవగాహన, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాలు వాడకం, మహిళల రక్షణ, షీ టీమ్స్ పనితీరు వంటి అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందన్నారు.మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. యువత చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిసకావద్దన్నారు. డ్రగ్స్,గంజాయి ఇతర మత్తు పదార్థాల అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఎస్ఐ, ఏఎస్ఐ, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

